# 64th Kannada Rajyotsava Celebrations at Dravidian University

తేది:01.11.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 64వ కన్నడ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వర్సిటీ కన్నడ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు భాషాభవనం సెమినారు హాలులో ఆచార్య శారద గారు సంచాలకులుగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.లోకనాథరెడ్డి, విశిష్ట అతిథిగా కులసచివులు ఆచార్య టి.అనురాధ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయంలో విసద్యనభ్యసించే ప్రతి విద్యార్థి కనీసం రెండు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. త్వరలోనే ఆయా భాషలు నేర్చుకోవడానికి ద్రావిడ విశ్వవిద్యాలయం ఆయా భాషలకు సంబంధించిన కొత్త డిప్లమో కోర్సులను ప్రవేశపెడుతామన్నారు. వాటికి సంబంధించిన తరగతులను ప్రతివారం చివరి రోజున తరగతులు నిర్వహిస్తామన్నారు. అనంతరం కన్నడ విద్యార్థులు ప్రారంభించిన "సిరిగన్నాడ" అనే పత్రికను ఆయన ఆవిష్కరించారు. కన్నడ విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి ప్రయత్నాలు మరిన్ని చేయాలని కోరారు.

కులసచివులు ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయంలో ద్రావిడ భాషల గురించి, సంస్కృతి గురించి ఇలాంటి కార్యక్రమాలు ముమ్ముందు ఇలా జరపాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

ఈ కార్యక్రమంలోవిద్యా విషయు పీఠాధిపతి ఆచార్య శ్రీనివాసకుమార్, డా.జయులలిత, డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



